



తెలుగు దినపత్రిక

# వార్త నిర్భయం

సామాన్యుని చేతిలో సామాజిక అస్త్రం!

www.vaarhtanirbhayam.com

ఎడిటర్ కాడేపాగు అశోక్

ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ





తెలంగాణ - ఆంధ్ర ప్రదేశ్ సంపుటి : 01 సంచిక : 140 చీఫ్ ఎడిటర్: కాడేపాగు అశోక్ పేజీలు : 04, వెల రూ. 4రూ/ గురువారం- 16 - ఏప్రిల్- 2026

Published From Kurnool : Circulated at 'Kurnool Srikakulam, VishakaPatanam, Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram,


## 24ఏళ్లలో మోదీపై ఒక్క అవినీతి మచ్చ లేదు- టీఎంసీ దోచుకున్న ప్రతి పైసా తిరిగి వసూలు చేస్తాం



- బంగాల్ లో ఎన్నికల ర్యాలీలో అమిత్ షా
- టీఎంసీ సర్కార్ పై విమర్శలు

ఢిల్లి : బంగాల్ లో తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే తృణమూల్ కాంగ్రెస్ దోచుకున్న ప్రతి పైసాను వడ్డీతో సహా తిరిగి వసూలు చేస్తామని కేంద్ర హోంమంత్రి అమిత్ షా హామీ ఇచ్చారు.

## మాకు రూ.25 లక్షల కోట్లు చెల్లించండి.. అమెరికాతో చర్చలకు ముందు ఇరాన్ డిమాండ్..

- అమెరికాతో రెండో సారి శాంతి చర్చలు ప్రారంభం కానున్న వేళ ఇరాన్ కీలక డిమాండ్‌ను ముందుకు తెచ్చింది.
- ఇటీవల జరిగిన యుద్ధంలో తమ దేశానికి భారీ నష్టం వాటిల్లిందని పేర్కొంటూ,
- దాదాపు 270 బిలియన్ డాలర్లు (సుమారు రూ. 25 లక్షల కోట్లు) పరిహారం చెల్లించాలని ఇరాన్ డిమాండ్ చేసింది.




ఢిల్లి : అమెరికాతో రెండో సారి శాంతి చర్చలు ప్రారంభం కానున్న వేళ ఇరాన్ కీలక డిమాండ్‌ను ముందుకు తెచ్చింది. ఇటీవల జరిగిన యుద్ధంలో తమ దేశానికి భారీ నష్టం వాటిల్లిందని పేర్కొంటూ, దాదాపు 270 బిలియన్ డాలర్లు (సుమారు రూ. 25 లక్షల కోట్లు) పరిహారం చెల్లించాలని ఇరాన్ డిమాండ్ చేసింది. తమకు జరిగిన నష్టాలను భర్తీ చేసేందుకు ఇతర దేశాలు సహాయపడాలని ఇరాన్ కోరుకుంటోంది యుద్ధం కారణంగా దేశంలోని మౌలిక సదుపాయాలు, గృహాలు, రవాణా వ్యవస్థలు తీవ్రంగా దెబ్బతిన్నాయని, ఈ నష్టాన్ని దేశం ఒంటరిగా భరించడం సాధ్యం కాదని, అంతర్జాతీయ స్థాయిలో పరిహారం అవసరమని ఇరాన్ పేర్కొంది. గృహ నిర్మాణాలు, మిగతా..2లో

## నియోజకవర్గాల పునర్విభజన బిల్లును

# వ్యతిరేకిస్తున్నాం

- రాజకీయ లబ్ది కోసం కేంద్రం ప్రయత్నం
- మహిళా రిజర్వేషన్ బిల్లుకు మేం మద్దతు ఇస్తున్నాం
- బిల్లు ప్రవేశపెడుతున్న విధానంపైనే మాకు అభ్యంతరం
- రాజకీయ దురుద్దేశంతో ఈ బిల్లు తెస్తున్నారు
- బిల్లుకు వ్యతిరేకంగా విపక్షాలన్నీ పోరాడుతాయి: ఖర్గే



ఢిల్లి : డీలిమిటేషన్ బిల్లుకు సంబంధించి కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కీలక వ్యాఖ్యలు చేశారు. నియోజకవర్గాల పునర్విభజన బిల్లును వ్యతిరేకించాలని నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు. అయితే మహిళా రిజర్వేషన్లకు తాము వ్యతిరేకం కాదని ఆయన స్పష్టం చేశారు. మిగతా..2లో

## మహిళా రిజర్వేషన్ బిల్లుకు కేసీఆర్ సంపూర్ణ మద్దతు



- డీలిమిటేషన్ బిల్లును పరిశీలించాకే నిర్ణయం ఉంటుందని వెల్లడి
- దక్షిణాది రాష్ట్రాల ప్రయోజనాల విషయంలో రాజీపడబోమని వెల్లడి

హైదరాబాద్: భారత ప్రభుత్వం రేపు పార్లమెంటులో ప్రవేశపెట్టనున్న మహిళా రిజర్వేషన్, నియోజకవర్గాల పునర్విభజన బిల్లులపై మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ స్పందించారు. ఎర్రవెల్లిలోని తన నివాసంలో పార్టీ సీనియర్ నాయకులు కేటీఆర్, హరీశ్ రావులతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా దేశ, రాష్ట్ర రాజకీయాలపై వారి మధ్య చర్చ జరిగింది. మహిళా రిజర్వేషన్ బిల్లుకు బీఆర్ఎస్ నుంచి సంపూర్ణ మద్దతు ఉంటుందని, కానీ నియోజకవర్గాల పునర్విభజన బిల్లు విషయానికి వస్తే మాత్రం దక్షిణాది రాష్ట్రాల ప్రయోజనాల విషయంలో

## డీలిమిటేషన్‌పై సీఎం రేవంత్ అసత్య ప్రచారం

# రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రాంచందర్‌రావు

- నియోజకవర్గాల పునర్విభజన అంశంపై సీఎం రేవంత్ రెడ్డి కావాలనే అసత్య ప్రచారానికి తెరలేపారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్‌రావు విమర్శించారు.
- సీట్ల పెంపు అనేది 2011 జనాభా లెక్కల ఆధారంగానే జరుగుతుందని, ఇందులో ఎలాంటి అనుమానాలకు తావులేదన్నారు.




వరంగల్, ఏప్రిల్ 15: నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) అంశంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కావాలనే అసత్య ప్రచారానికి తెరలేపారని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్‌రావు విమర్శించారు. ఇవాళ (బుధవారం) వరంగల్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సీఎం వ్యాఖ్యలపై ఘాటుగా స్పందించారు.

### 2011 జనాభా లెక్కలే ప్రామాణికం

నియోజకవర్గాల పునర్విభజన అనేది రాజ్యాంగబద్ధమైన ప్రక్రియ అని రాంచందర్‌రావు స్పష్టం చేశారు. 'సీట్ల పెంపు అనేది 2011 జనాభా లెక్కల ఆధారంగానే జరుగుతుంది. ఇందులో ఎలాంటి అనుమానాలకు తావులేదు. కానీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాత్రం ప్రజల్లో గందరగోళం సృష్టించేలా మాట్లాడుతూ రాజకీయం చేస్తున్నారు' అని ఆయన మండిపడ్డారు.

## అదే జరిగితే కేసీఆర్ ముందుండి ఉద్యమాన్ని నడిపిస్తారు

### బీజేపీకి కేటీఆర్ హెచ్చరిక

- మహిళా రిజర్వేషన్ బిల్లుకు మద్దతిస్తామన్న కేటీఆర్
- డీలిమిటేషన్ బిల్లు పేరుతో దక్షిణాదికి అన్యాయం చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరిక
- బీజేపీ తెలంగాణకు ఎప్పుడూ మంచి చేయదని విమర్శ




హైదరాబాద్ : నియోజకవర్గాల పునర్విభజన బిల్లులో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరిగితే కేసీఆర్ ముందుండి ఉద్యమాన్ని నడిపిస్తారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. డీలిమిటేషన్ బిల్లు పేరుతో మనకు అన్యాయం జరిగితే కేసీఆర్ నాయకత్వంలో ఉద్యమం మొదలవుతుందని హెచ్చరించారు. పార్లమెంటులో ప్రస్తుతం దక్షిణాది రాష్ట్రాల వాటా 24 శాతంగా ఉందని, డీలిమిటేషన్ తర్వాత ఇది అలాగే ఉండాలని అన్నారు.

## డీలిమిటేషన్ ఏపీ ప్రయోజనాలను దెబ్బతీస్తుంది: చంద్రబాబుకు షర్మిల బహిరంగ లేఖ



- ఏపీ తన రాజకీయ ప్రభావాన్ని కోల్పోతుందన్న షర్మిల
- డీలిమిటేషన్ ను చంద్రబాబు వ్యతిరేకించాలని విన్నపం
- దీనిపై చర్చించేందుకు ఒకరోజు ప్రత్యేక అసెంబ్లీ సమావేశాన్ని ఏర్పలుడు చేయాలని సూచన

అమరావతి : నియోజకవర్గాల పునర్విభజన అంశంపై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల ముఖ్యమంత్రి చంద్రబాబుకు మూడు పేజీల బహిరంగ లేఖ రాశారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన 2011 జనాభా లెక్కల ఆధారిత పునర్విభజన ప్రక్రియ రాష్ట్ర ప్రయోజనాలను దారుణంగా దెబ్బతీస్తుందని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుత ప్రతిపాదనల వల్ల ఆంధ్రప్రదేశ్ తన రాజకీయ ప్రభావాన్ని కోల్పోవడమే మిగతా..2లో

## హైదరాబాద్ సహా పలు జిల్లాలకు వాతావరణ శాఖ ఆరెంజ్ హెచ్చరిక



- తెలంగాణలో పలు ప్రాంతాల్లో 43 డిగ్రీలు దాటిన ఉష్ణోగ్రతలు
- రానున్న మూడు రోజుల్లో ఒకటి నుంచి రెండు డిగ్రీలు పెరిగే అవకాశం
- వడగాలులు వీచే జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ

హైదరాబాద్ : ఉమ్మడి ఆదిలాబాద్, మహబూబ్ నగర్, నిజామాబాద్, ఖమ్మం, మెదక్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, హైదరాబాద్ జిల్లాలకు వాతావరణ శాఖ ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసింది. తెలంగాణ రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు 43 డిగ్రీలు దాటి నమోదవుతున్నాయి. రానున్న మూడు రోజుల్లో కూడా ఉష్ణోగ్రతలు క్రమంగా ఒకటి నుంచి రెండు డిగ్రీలు పెరిగే అవకాశం ఉందని వెల్లడించింది. ఈ మూడు రోజులు పలు జిల్లాల్లో వడగాలులు వీచే అవకాశం ఉందని హెచ్చరించింది. ఆయా జిల్లాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 41 నుంచి 44 డిగ్రీల మేర నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. మిగతా..2లో

## సత్యసాయి జిల్లా పేలుడు ఘటనపై జగన్ దిగ్భ్రాంతి



- జిలెటిన్ స్టిక్స్, గ్యాస్ సిలిండర్లు పేలిన ఘటనలో ఐదుగురు మృతి
- మృతుల కుటుంబాలకు సానుభూతిని తెలియజేసిన జగన్
- పేలుడు పదార్థాల నిల్వపై కట్టుదిట్టమైన నిఘా ఉండాలని సూచన

## నాపై ఉంచిన నమ్మకాన్ని

# నిలబెట్టుకుంటా

- తెలుగు దేశం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా తనను ఎంపిక చేయటాన్ని అదృష్టంగా భావిస్తున్నానని మంత్రి నారా లోకేశ్ అన్నారు.
- పార్టీ బలోపేతం కోసం శక్తివంచన లేకుండా కష్టపడతానని, తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని స్పష్టం చేశారు.
- ప్రాణం పోతున్నా ప్రత్యర్థి పేరు తన నోట పలకని తోట చంద్రయ్య.. రక్తమోడుతున్నా పోలింగ్ బూతులో కూర్చున్న మంజులారెడ్డి నాకు స్ఫూర్తి.



అమరావతి, ఏప్రిల్ 15: తెలుగు దేశం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా తనను ఎంపిక చేయటాన్ని అదృష్టంగా భావిస్తున్నానని మంత్రి నారా లోకేశ్ అన్నారు. పార్టీ బలోపేతం కోసం శక్తివంచన లేకుండా కష్టపడతానని, తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని స్పష్టం చేశారు. బుధవారం చంద్రగిరి నియోజకవర్గ కార్యకర్తల సమావేశంలో లోకేశ్ పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎంపికైన యువనేత లోకేశ్ తొలిసారిగా మిగతా..2లో




## మొదటి పేజి తరువాయి

# సత్యసాయి జిల్లా పేలుడు ఘటనపై జగన్ దిగ్భ్రాంతి

అమరావతి : శ్రీ సత్యసాయి జిల్లా కదిరి మండలం కుమ్మరవాండ్లపల్లిలో జరిగిన ఘోర ప్రమాదంపై వైసీపీ అధినేత జగన్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. జిలెటిన్ స్టిక్స్, గ్యాస్ సిలిండర్లు పేలిన ఘటనలో ఐదుగురు ప్రాణాలు కోల్పోవడం మనసుని కలచివేసిందని అన్నారు. ఈ ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన జగన్... గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. బాధితుల్లో కొందరి పరిస్థితి విషమంగా ఉండటం ఆందోళన కలిగిస్తోందని, పేలుడు ధాటికి ఇళ్లు కూడా ధ్వంసమవడం దురదృష్టకరమని పేర్కొన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే పేలుడు పదార్థాల నిల్వపై ప్రభుత్వం కట్టుదిట్టమైన నిఘా ఉంచాలని, నిబంధనలు అతిక్రమించిన బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ కష్ట సమయంలో బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలబడి, తగిన ఆర్థిక సహాయం అందించాలని సూచించారు. ఘటనా స్థలంలో సహాయక చర్యలు వేగవంతం చేయాలని, గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందేలా చూడాలని పార్టీ శ్రేణులకు, అధికారులకు విజ్ఞప్తి చేశారు.

# 24ఏళ్లలో మోదీపై ఒక్క అవినీతి మచ్చ లేదు
# టీఎంసీ దోచుకున్న ప్రతి పైసా తిరిగి వసూలు చేస్తాం

24 ఏళ్లుగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధికారంలో ఉన్నప్పటికీ, ఆయనపై ఒక్క అవినీతి ఆరోపణ కూడా లేదని ఆయన పేర్కొన్నారు. బుధవారం ఉత్తర బంగాల్ లోని జల్పాయ్ గుడి జిల్లా రాజ్ గంజ్ లోని ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు. “ముఖ్యమంత్రి మమతా బెనర్జీ అధికారం నుంచి వైదొలగడం ఖాయం. ఆ ప్రక్రియను ప్రారంభించే బాధ్యత ఇక్కడ నుంచే ప్రారంభమవుతుంది. ప్రధాని మోదీ గుజరాత్‌లో 12 ఏళ్లు పాలించారు. కేంద్రంలో మరో 12 ఏళ్లుగా నాయకత్వం వహిస్తున్నారు. అయినా సరే ఒక్క రూపాయి అవినీతి ఆరోపణ కూడా ఎదుర్కోలేదు. బంగాల్ లో బీజేపీని అధికారంలోకి తీసుకురండి. టీఎంసీ నాయకులు ప్రజల నుంచి దొంగలించిన ప్రతి పైసాను, వడ్డీతో సహా మేం తిరిగి రాబడతాం“ అని అమిత్ షా తెలిపారు.

# నియోజకవర్గాల పునర్విభజన బిల్లును వ్యతిరేకిస్తున్నాం

రాజకీయ లబ్ధి కోసం కేంద్రం ప్రయత్నిస్తోందని ఖర్గే ఆరోపించారు. “మహిళా రిజర్వేషన్ బిల్లుకు మేమంతా అనుకూలం. కానీ వారు దాన్ని తీసుకువచ్చిన విధానం పట్ల మాకు అభ్యంతరాలున్నాయి. ఇది పూర్తిగా రాజకీయ ప్రేరేపితం. కేవలం ప్రతిపక్ష పార్టీలను అణిచివేయడానికే ప్రభుత్వం ఇలా చేస్తోంది. మహిళా రిజర్వేషన్ బిల్లు మద్దతు ఇవ్వాలని మేమంతా నిర్ణయించాం. 2010 నుంచి 2023 వరకు రాజ్యాంగ సవరణకు అంగీకరించాం. పాత సవరణలనే అమలు చేయాలని కోరుతున్నాం. నియోజకవర్గాల పునర్విభజన(డీలిమిటేషన్) విషయంలో వారు(ప్రభుత్వం) కొన్ని గిమ్మిక్కులు చేస్తోంది. పార్టీలన్నీ ఏకతాటిపై నిలిచి పార్లమెంటులో ఐక్యంగా పోరాడాలి. మేం ఈ బిల్లును వ్యతిరేకిస్తాం, కానీ మహిళా రిజర్వేషన్లకు మేం వ్యతిరేకం కాదు. ఈ బిల్లులో వారు పొందుపరిచిన విధానం చూస్తే కనీసం జనాభా లెక్కల ప్రక్రియను కూడా పూర్తి చేయకుండానే డీలిమిటేషన్ అంశాన్ని చేర్చారు. రాజ్యాంగ అధికారాలన్నింటినీ కార్యనిర్వాహక వ్యవస్థ తన గుప్పిట్లోకి తీసుకుంటోంది. ప్రధానంగా వ్యవస్థలు, పార్లమెంటు చేతుల్లో ఉండాల్సిన అధికారాన్ని ఎప్పుడైనా డీలిమిటేషన్ మార్చుకునే వీలుగా వారు తమ చేతుల్లోకి తీసుకున్నారు. అసోం, జమ్మూకశ్మీర్‌లో వారు ఇప్పటికే మమ్మల్ని మోసం చేశారు.“

# మాకు రూ.25 లక్షల కోట్లు చెల్లించండి..
# అమెరికాతో చర్చలకు ముందు ఇరాన్ డిమాండ్..

మౌలిక వసతులు ధ్వంసం అవడమే కాకుండా, చమురు, వాణిజ్య రంగాల్లో మూసివేత వల్ల నష్టాలు భారీగా ఉన్నాయని ఇరాన్ అధికారులు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో నష్టాల అంచనా ఇంకా పెరిగే అవకాశముందని అధికారులు చెబుతున్నారు తమ నష్టాలను భర్తీ చేసుకునేందుకు హోర్ముజ్ జలసంధి ద్వారా వెళ్లే నౌకలపై పన్ను విధించడం వంటి చర్యలను కూడా ఇరాన్ పరిశీలిస్తున్నట్లు సమాచారం . కాగా, యుద్ధ సమయంలో ఐదు అరబ్ దేశాలు తమ భూ భాగాన్ని ఉపయోగించేందుకు అమెరికా-ఇజ్రాయెల్ దళాలకు అనుమతి ఇచ్చాయని, ఆ దేశాలు కూడా తమకు పరిహారం చెల్లించాలని ఇరాన్ ఇప్పటికే కోరింది.

# హైదరాబాద్ సహా పలు జిల్లాలకు
# వాతావరణ శాఖ ఆరెంజ్ హెచ్చరిక

నిజామాబాద్, ఖమ్మం, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వడగాలులు వీచే అవకాశం ఉందని, గురువారం ఉమ్మడి ఆదిలాబాద్‌తో పాటు నాగర్ కర్నూలు, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వడగాలులు వీస్తాయని తెలిపింది. వడగాలులు వీచే జిల్లాలకు వాతావరణ శాఖ ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది.

# డీలిమిటేషన్‌పై సీఎం రేవంత్ అసత్య ప్రచారం:
# రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రాంచందర్‌రావు


### ‘హైబ్రిడ్ సిస్టమ్‘ ఒక వింత ప్రయోగం

సీఎం రేవంత్ రెడ్డి ప్రతిపాదించిన ‘హైబ్రిడ్ సిస్టమ్‘ అనే విధానం ప్రపంచంలోనే ఎక్కడా లేదని రాంచందర్‌రావు ఎద్దేవా చేశారు. డీలిమిటేషన్‌కు సంబంధించి రేవంత్ రెడ్డి చెబుతున్న ప్రతిపాదనలు అసంబద్ధంగా ఉన్నాయని, అవేవీ చట్టబద్ధమైనవి కావని ఆయన కొట్టిపారేశారు. కేవలం రాజకీయ ప్రయోజనాల కోసమే కూటమి, కాంగ్రెస్ పార్టీ ప్రజల్లో అపోహలు సృష్టిస్తున్నాయని ధ్వజమెత్తారు. నియోజకవర్గాల పెంపు విషయంలో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందన్న ప్రచారంలో వాస్తవం లేదు. సీఎం రేవంత్ రెడ్డి తన బాధ్యతారాహిత్య వ్యాఖ్యలతో ప్రజలను తప్పుదోవ పట్టించడం మానుకోవాలి.‘ అని రాంచందర్‌రావు అన్నారు. దేశవ్యాప్తంగా డీలిమిటేషన్ ప్రక్రియపై చర్చ జరుగుతున్న వేళ, రాష్ట్ర ముఖ్యమంత్రి చేస్తున్న వ్యాఖ్యలు కేవలం కేంద్ర ప్రభుత్వంపై బురద చల్లడానికేనని రాంచందర్‌రావు విమర్శించారు. పునర్విభజన ప్రక్రియ చట్టప్రకారం పారదర్శకంగా జరుగుతుందని ఆయన ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు.

# అదే జరిగితే కేసీఆర్ ముందుండి
# ఉద్యమాన్ని నడిపిస్తారు: బీజేపీకి కేటీఆర్ హెచ్చరిక

బీజేపీ పార్టీ తెలంగాణకు ఎప్పుడూ మంచి చేయదని విమర్శించారు. అసెంబ్లీ నియోజకవర్గాలు, పార్లమెంటు సీట్లను 50 శాతం పెంచుతామని కిషన్ రెడ్డి చెబుతున్నారని, కానీ డీలిమిటేషన్ బిల్లులో ఆ అంశమే లేదని అన్నారు. కిషన్ రెడ్డి చెప్పిన ప్రకారం అసెంబ్లీ స్థానాలు 119 నుంచి 179కి, 17 లోక్ సభ స్థానాలకు 26 పెరుగుతాయని చెప్పారని తెలిపారు. కానీ బిల్లులో ఈ పెరుగుదల లేదని అన్నారు. బీజేపీ ఎప్పుడూ తెలంగాణకు మిత్రుడు కాదని విమర్శించారు. 2014 ఏపీ పునర్విభజన బిల్లులోనే సీట్ల పెంపు హామీ ఉందని గుర్తు చేశారు. కానీ ఇప్పటి వరకు ఆ హామీని నెరవేర్చలేదని అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లుకు బీఆర్ఎస్ అనుకూలమేనని, కానీ డీలిమిటేషన్ బిల్లులో మాత్రం తెలంగాణకు అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు.

# మహిళా రిజర్వేషన్ బిల్లుకు
# కేసీఆర్ సంపూర్ణ మద్దతు



రాజీపడే ప్రసక్తి లేదని అన్నారు. చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లుకు బీఆర్ఎస్ పూర్తి మద్దతు తెలుపుతుందని కేసీఆర్ ప్రకటించారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడే అసెంబ్లీలో మహిళా రిజర్వేషన్ బిల్లు కోసం తీర్మానం చేశామని గుర్తు చేశారు. ఈ బిల్లుకు రాజ్యసభలో బీఆర్ఎస్ ఎంపీలు మద్దతు పలుకుతారని తెలిపారు. అదే సమయంలో నియోజకవర్గాల పునర్విభజన బిల్లుపై కేసీఆర్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరిగేలా బిల్లు ఉంటే అంగీకరించేది లేదని స్పష్టం చేశారు. ప్రస్తుతం లోక్ సభలో దక్షిణాది రాష్ట్రాలకు 24 శాతం సీట్లు ఉన్నాయని గుర్తు చేశారు. పునర్విభజన తర్వాత ఈ శాతం ఏమాత్రం తగ్గకూడదని సూచించారు. 2011 జనాభా లెక్కల ప్రకారం డీలిమిటేషన్ జరిగితే జనాభా నియంత్రణ పాటించిన దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందని హెచ్చరించారు. బిల్లులోని ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాత నియోజకవర్గాల పునర్విభజన బిల్లుపై పార్టీ తుది నిర్ణయం తీసుకుంటుందని కేసీఆర్ తెలిపారు. అంతవరకు మనం తొందరపడకూడదని పార్టీ నాయకులకు సూచించారు. ఈ నెల 20న జగిత్యాలలో నిర్వహించనున్న బహిరంగ సభ, ఏప్రిల్ 27న పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు.


# నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటా

## మొదటి పేజి తరువాయి

తమ ప్రాంతానికి రావడంతో చంద్రగిరి నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పూలమాలలతో ఆయనను ముంచెత్తారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ.. ‘ప్రత్యర్థులు బెదిరించినా భయపడకుండా తొడగొట్టి ఎన్నికల బరిలో నిలబడిన అంజిరెడ్డి తాత.. ప్రాణం పోతున్నా ప్రత్యర్థి పేరు తన నోట పలకని తోట చంద్రయ్య.. రక్తమోడుతున్నా పోలింగ్ బూతులో కూర్చున్న మంజులారెడ్డి నాకు స్ఫూర్తి. మీ అందరి త్యాగాల వల్లే 94 శాతం సీట్లతో ఈ రోజు మేమంతా ఇక్కడ కూర్చున్నాం. ప్రజలు, కార్యకర్తలపై తప్పుడు కేసులు బనాయించి, ఇబ్బంది పెట్టిన వారిపై చర్యలుంటాయని పాదయాత్రలో చెప్పా.. అదే ఇప్పుడు చేస్తున్నాం. మేం వారి మాదిరిగా రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలు చేయడం లేదు’.. ‘అభంశుభం తెలియని అమర్నాథ్ గౌడ్, అబ్దుల్ సలాం, తోట చంద్రయ్య వంటి వారిని నిర్ధాక్షిణ్యంగా పొట్టనబెట్టుకున్నారు. దోషులపై చట్టపరిధిలో చర్యలు తీసుకుంటున్నాం. మూడు రోజుల క్రితం దేవాలయానికి అడ్డుగా ఉన్న కారు తీయమని చెప్పినందుకు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి మనుషులు భక్తులపై దాడిచేశారు. భక్తులపై దాడిచేస్తే ప్రభుత్వం చూస్తూ ఊరుకోదు. అటువంటి దుశ్చర్యకు పాల్పడేవారిని వదిలిపెట్టే ప్రసక్తిలేదు. తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు తన రాజకీయ జీవితాన్ని చంద్రగిరి నుంచే ప్రారంభించారు’ అని అన్నారు. లోకేశ్ తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ.. ‘యువగళం పాదయాత్రలో చంద్రగిరి నాకు టర్నింగ్ పాయింట్. ఈ రోజు ఇక్కడే నా రాజకీయ పదోన్నతికి సంబంధించిన శుభవార్త విన్నాను. అందుకే చంద్రగిరి మాకు అచ్చివచ్చిన నియోజకవర్గం. తెలుగుదేశం పార్టీలో కార్యకర్తే అధినేత. ఇటీవల పార్టీ ఆవిర్భావ దినోత్సవం రోజున సీఎం చంద్రబాబు పక్కన సామాన్య కార్యకర్తలు కూర్చున్నారు. కార్యకర్తల కోసం సుమారు రూ.150 కోట్ల బీమా సొమ్ము వెచ్చించాం. గత ప్రభుత్వంలో కేడర్‌పై పెట్టిన తప్పుడు కేసులన్నీ ఎత్తేస్తాం. గతంలో పెండింగ్‌లో ఉన్న బిల్లులు చాలా వరకు క్లియర్ చేశాం. మిగిలినవి కూడా త్వరలో విడుదల చేస్తాం. కార్యకర్తలను ఆర్థికంగా బలోపేతం చేసే బాధ్యత మేం తీసుకుంటాం. కోటిమంది సభ్యులు గల అతిపెద్ద కుటుంబం తెలుగుదేశం’.. ‘ఇంత పెద్ద కుటుంబంలో చిన్నచిన్న సమస్యలు సహజం. నమ్మిన సిద్ధాంతం కోసం కేడర్ కలసికట్టుగా కష్టపడి పనిచేయాలి. అలిగి ఇంట్లో పడుకుంటే నష్టపోయేది మనమే. అధునాతన టెక్నాలజీతో ప్రతి కార్యకర్త చేసే పనిని ట్రాక్ చేస్తున్నాం. పార్టీ కోసం పనిచేసే ప్రతి కార్యకర్తను ‘మై టీడీపీ యాప్’ ద్వారా గుర్తించి, సముచిత స్థానం కల్పిస్తాం. చంద్రగిరి చెవిలో పువ్వుగా పేరొందిన చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని జగనే నమ్మడం లేదు. ఆయన చేతివాటం జగన్‌కు అర్థమైంది. మద్యంలో 600 కోట్లు కొట్టేశాడు. దేవుడి లడ్డూలు, వస్త్రాలను సైతం అమ్ముకున్నాడు. అటువంటి అవినీతిపరుడి నుంచి చంద్రగిరి ప్రజలకు విముక్తి లభించింది. ఎమ్మెల్యే పులివర్తి నాని నియోజకవర్గంలో పనుల కోసం మా వెంట పడుతుంటారు. గత 22 నెలల్లో నియోజకవర్గంలో రూ.900 కోట్లతో పనులకు శ్రీకారం చుట్టారు. చంద్రగిరికి పరిశ్రమలు తెచ్చే బాధ్యత నాది. చిన్నచిన్న సమస్యలను పక్కనబెట్టి టీడీపీ, జనసేన, బీజేపీ కేడర్ కలసికట్టుగా ప్రత్యర్థులపై పోరాడాలి’ అని అన్నారు.

# నాపై నమ్మకంతో మరోసారి పదవి అప్పగించిన ముఖ్యమంత్రికి ధన్యవాదాలు

## మొదటి పేజి తరువాయి



అమరావతి : తెలుగుదేశం పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడిగా పల్లా శ్రీనివాసరావు మరోసారి నియమితుడయ్యారు. తనపై నమ్మకంతో రెండోసారి ఈ కీలక బాధ్యతలు అప్పగించినందుకు ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత చంద్రబాబుకు ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అదే సమయంలో, పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నారా లోకేశ్ నియామకం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు బుధవారం ఆయన అమరావతి నుంచి ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఒక బీసీ బిడ్డగా తనకు ఈ స్థాయిలో గుర్తింపు లభించడం చంద్రబాబు దూరదృష్టికి, బీసీల పట్ల ఆయనకున్న చిత్తశుద్ధికి నిదర్శనమని పల్లా శ్రీనివాసరావు పేర్కొన్నారు. కార్యకర్తల సంక్షేమమే లక్ష్యంగా, సీనియర్ల అనుభవాన్ని గౌరవిస్తూనే యువతను ప్రోత్సహిస్తామని తెలిపారు. భవిష్యత్ తరాలకు టీడీపీని ఒక తిరుగులేని రాజకీయ శక్తిగా తీర్చిదిద్దుతామని ఆయన భరోసా ఇచ్చారు. పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నారా లోకేశ్ బాధ్యతలు చేపట్టడం టీడీపీ చరిత్రలో ఒక సువర్ణ అధ్యాయమని పల్లా అభివర్ణించారు. తన పనితీరుతో క్షేత్రస్థాయి యంత్రాంగాన్ని, యువతరాన్ని ఏకతాటిపైకి తెచ్చిన లోకేశ్... రాబోయే రోజుల్లో పార్టీని మరిన్ని విజయాల వైపు నడిపిస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఆయన నియామకం పార్టీ నవశకానికి వారధిగా నిలుస్తుందన్నారు. టీడీపీలో కార్యకర్తే అధినేత అని ఈ నియామకాలతో మరోసారి రుజువైందని పల్లా శ్రీనివాసరావు అన్నారు. సామాన్య మండల స్థాయి అధ్యక్షులకు సైతం అత్యున్నత కమిటీ అయిన పోలిట్ బ్యూరోలో స్థానం కల్పించడం అభినందనీయమన్నారు. జాతీయ, రాష్ట్ర కమిటీల్లో కొత్తగా నియమితులైన నాయకులందరికీ ఆయన శుభాకాంక్షలు తెలిపారు. వారి నియామకం వారి శ్రమకు, నిబద్ధతకు దక్కిన గుర్తింపు అని కొనియాడారు. ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లి, పార్టీని అన్ని స్థాయిల్లో మరింత బలోపేతం చేయాలని ఆయన ఆకాంక్షించారు.

# డీలిమిటేషన్ ఏపీ ప్రయోజనాలను దెబ్బతీస్తుంది: చంద్రబాబుకు షర్మిల బహిరంగ లేఖ

## మొదటి పేజి తరువాయి


కాకుండా, వేల కోట్ల రూపాయల ఆర్థిక అవకాశాలను కూడా నష్టపోతుందని షర్మిల హెచ్చరించారు. ఇది రాష్ట్ర భవిష్యత్తుకు పెద్ద ముప్పుగా మారుతుందని పేర్కొన్నారు. దక్షిణాది రాష్ట్రాలకు, ముఖ్యంగా ఏపీకి అన్యాయం చేసే ఈ డీలిమిటేషన్ ప్రక్రియను ముఖ్యమంత్రిగా చంద్రబాబు బహిరంగంగా, నిస్సంకోచంగా వ్యతిరేకించాలని ఆమె కోరారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, పార్టీలకతీతంగా ఆంధ్రప్రదేశ్‌కు చెందిన 25 మంది లోక్‌సభ సభ్యులు, 11 మంది రాజ్యసభ సభ్యులను ఏకతాటిపైకి తీసుకురావాలని సూచించారు. పార్లమెంటులో ఈ బిల్లుకు వ్యతిరేకంగా ఓటు వేసేలా అందరినీ ప్రోత్సహించాలని డిమాండ్ చేశారు. ఈ అంశంపై చర్చించేందుకు అత్యవసరంగా ఒకరోజు ప్రత్యేక శాసనసభ సమావేశాన్ని ఏర్పాటు చేయాలని షర్మిల కోరారు. డీలిమిటేషన్ ఫ్రేమ్‌వర్క్‌ను తిరస్కరిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేసి, దానిని కేంద్రానికి పంపాలని సూచించారు.ఇది కేవలం రాజకీయ నిర్ణయం మాత్రమే కాదని, భావితరాల భవితను కాపాడే రాజ్యాంగ బాధ్యతని ఆమె గుర్తు చేశారు. కేంద్రంలో అధికార కూటమిలో భాగస్వామిగా ఉన్న టీడీపీ, రాష్ట్ర హక్కుల కోసం గట్టిగా నిలబడాలని ఈ లేఖ ద్వారా ఆమె విజ్ఞప్తి చేశారు.




# డీలిమిటేషన్ పై దక్షిణాది రాష్ట్రాలు ఆందోళన చెందాల్సిన పనిలేదు

### లోక్‌సభలో అన్ని రాష్ట్రాల వాటాను ఏకరీతిగా 50శాతం పెంచనున్నట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడి

### అన్ని పార్టీలతో మాట్లాడిన తర్వాతే ఒక నిర్ణయం : నిర్మలా సీతారామన్- ఖర్గే నివాసంలో కాంగ్రెస్ కీలక సమావేశం



ఢిల్లీ : మహిళా రిజర్వేషన్ బిల్లు అమలు కోసం చేపట్టే నియోజకవర్గాల పునర్విభజనపై దక్షిణాది రాష్ట్రాలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కేంద్రవర్గాలు తెలిపాయి. లోక్‌సభలో అన్ని రాష్ట్రాల వాటాను ఏకరీతిగా 50శాతం పెంచనున్నట్లు ప్రభుత్వ వర్గాలు చెప్పినట్లు జాతీయ మీడియా పేర్కొంది. దక్షిణాది రాష్ట్రాలు ఆందోళన చెందాల్సిన పనిలేదని కేంద్రవర్గాలు పేర్కొన్నాయి. 2011 జనాభా లెక్కలు ఇక్కడ నిర్ణయాత్మక అంశం కావని తెలిపాయి. అంటే దామాషా పరంగా చూస్తే ఎటువంటి మార్పూ ఉండదని, ప్రాతినిధ్యం తగ్గుతుందేమోనన్న దక్షిణాది ఆందోళనలను ఈ విధానం నివారిస్తుందని వివరించాయి. దక్షిణాది రాష్ట్రాలకు ఎటువంటి నష్టమూ వాటిల్లదని, ప్రతీ రాష్ట్రానికి కేటాయించిన సీట్ల సంఖ్య కూడా 50 శాతం పెరుగుతుందని స్పష్టం చేశాయి.

### అన్ని పార్టీలతో మాట్లాడిన తర్వాతే ఒక నిర్ణయం : నిర్మలా సీతారామన్

మరోవైపు నియోజకవర్గాల పునర్విభజనను ప్రతిపక్ష కూటమి వ్యతిరేకిస్తున్న నేపథ్యంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ స్పందించారు. డీలిమిటేషన్ కమిషన్ ప్రతి రాజకీయ పార్టీని సంప్రదిస్తుందని స్పష్టం చేశారు. బంగాల్ లోని పూర్బ బర్ధమాన్‌లో పర్యటించిన ఆమె, ఈ మేరకు ప్రముఖ వార్త సంస్థ ఏఎన్ఐతో మాట్లాడారు. డీలిమిటేషన్ విభజిస్తుందన్న బంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ వ్యాఖ్యలపై నిర్మలా సీతారామన్ తీవ్రంగా విరుచుకుపడ్డారు. ఆమె మహిళలకు రిజర్వేషన్లను ఆపి, బంగాల్ ప్రజల మనసుల్లో భయాన్ని నింపడానికి ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. “లోక్‌సభలో సీట్లను 850కి పెంపు అనేది ఒక గరిష్ఠ పరిమితి. ప్రతి రాష్ట్రానికి ఒక డీలిమిటేషన్ కమిటీ ఉంటుంది. అది అన్ని పార్టీలతో మాట్లాడిన తర్వాతే ఒక నిర్ణయం తీసుకుంటుంది. మరి భయం ఎందుకు? మీకు ఎస్ ఐఆర్ అంటే భయమా? ఎన్నికల సంఘం, పార్లమెంట్ ఆమోదించిన ప్రతి చట్టం గురించి మీకు భయం. కానీ ఇక్కడ మీరేమీ చేయరు“ అని నిర్మలా సీతారామన్ అన్నారు.

### ఖర్గే నివాసంలో కాంగ్రెస్ కీలక సమావేశం

ఇదిలా ఉండగా, పార్లమెంటు ప్రత్యేక సమావేశాల నేపథ్యంలో మహిళా రిజర్వేషన్ల చట్టానికి సంబంధించిన వ్యూహాన్ని చర్చించేందుకు కాంగ్రెస్ కీలక సమావేశం ఏర్పాటు చేసింది. పార్లమెంట్ లో అనుసరించాల్సిన వ్యూహాలపై పార్టీకి అగ్రనేతలు అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నివాసంలో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో మహిళా రిజర్వేషన్ల అంశంతో పాటు నియోజకవర్గాల పునర్విభజన అంశంపై కూడా చర్చించారు. కాగా, మహిళా రిజర్వేషన్ల చట్టం, నియోజకవర్గాల పునర్విభజనకు సంబంధించిన బిల్లులను ప్రభుత్వం మంగళవారం ఎంపీలకు పంపిణీ చేసింది.

### డీలిమిటేషన్ ప్రక్రియ నిష్పక్షపాతంగా జరగాలి : చిదంబరం

డీలిమిటేషన్ ప్రక్రియ నిష్పక్షపాతంగా, పారదర్శకంగా జరగాలని కాంగ్రెస్ రాజ్యసభ ఎంపీ, మాజీ కేంద్ర మంత్రి పి. చిదంబరం డిమాండ్ చేశారు. తమిళనాడు కోయంబత్తూరులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడిన ఆయన, లోక్‌సభ సీట్లను 50 శాతం పెంచాలన్న ప్రతిపాదనను ఒక భ్రమగా అభివర్ణించారు. మహిళా రిజర్వేషన్లు, లోక్‌సభ సీట్లను 850కి పెంచే రాజ్యాంగ సవరణను ఆమోదించేందుకు ఏర్పాటు చేసిన ప్రత్యేక పార్లమెంట్ సమావేశాల సమయాన్ని ఆయన వ్యతిరేకించారు. తమిళనాడు, బంగాల్‌లో ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో పలువురు ప్రతిపక్ష ఎంపీలు పార్లమెంట్‌కు హాజరు కాలేకపోవచ్చని అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం లోక్‌సభలో 543 సీట్లు ఉన్నాయి. 2029 లోక్‌సభ ఎన్నికల నుంచి అమలు చేయాలనే ఉద్దేశంతో, లోక్‌సభ సీట్ల సంఖ్యను 850కి పెంచాలని కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించింది. ఇందులో 815 సీట్లు రాష్ట్రాలకు, మిగిలిన 35 సీట్లు కేంద్రపాలిత ప్రాంతాలకు కేటాయించనున్నట్లు సమాచారం. ఏప్రిల్ 16 నుంచి జరగనున్న పార్లమెంటు ప్రత్యేక సమావేశాల్లో రాజ్యాంగ సవరణ బిల్లును తీసుకురావాలని ప్రభుత్వం భావిస్తోంది. లోక్‌సభ సీట్ల సంఖ్యలో 50 శాతం పెరుగుదల ఉండనున్నప్పటికీ, ఈ పెరుగుదల ప్రతి రాష్ట్రానికి జనాభా నిష్పత్తి ఆధారంగా ఉండదని ప్రతిపక్ష పార్టీలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.

# హైడ్రాకు హైకోర్టు బ్రేకు

ప్రజాస్వామ్య వ్యవస్థ పరిధిలో ఏర్పాటయ్యే కొన్ని సంస్థలు ప్రజాకంటకంగా తయారైతే ఎలా? అక్రమాలను అడ్డుకునేందుకు తగిలించిన కోరలతో అవి అమాయకులను కాటేస్తే ఎలా? చెరువులు, కుంటలు, తదితర జలవనరుల్లోకి చొచ్చుకుపోయిన జనావాసాల సమస్య పరిష్కారానికి ఏర్పాటైన హైడ్రా పనితీరును గమనించిన ఎవరికైనా ఈ తరహా సందేహాలు ముప్పిరిగొనడం సహజమే. అసలు చట్టం, న్యాయం అమలయ్యే దేశంలో ఇలాంటివి ఎలా జరుగుతున్నాయి? ఎందుకు జరుగుతున్నాయి? అర్ధరాత్రి, అపరాత్రి అనకుండా దాడులు చేయడం, ఇండ్లల్లో చిన్నపిల్లలు కనీసం పుస్తకాలు సర్దుకునే అవకాశం కూడా లేకుండా కూల్చివేతలు చేపట్టడం, ఉన్నపళంగా బస్తీవాసులను రోడ్డున పడేయటం వంటి చర్యలు అమానుషం కాకపోతే మరేమిటి? కోర్టుల నుంచి ఉపశమనం పొందే వీల్లేకుండా వారాంతాల్లో కూల్చివేతలు చేపట్టడం కుటిలబుద్ధిని సూచిస్తుందని చెప్పాలి. ఈ నిరంకుశ, కర్కశ బుల్డోజర్ ఆగడాలకు హైకోర్టు సోమవారం ఇచ్చిన ఆదేశాలతో బ్రేకులు వేయడం ముదావహం. ఆగమేఘాల మీద జరిపే కూల్చివేతలకు చెక్ పెట్టింది. న్యాయవివాదంలో ఉన్న భూముల్లో సైతం రాత్రికి రాత్రే బోర్డులు పాతే మాఫియా ఎత్తుగడలు హైడ్రా అత్యుత్సాహానికి పరాకాష్టగా భావించాలి. సమాంతర ప్రభుత్వాన్ని నడుపుతున్నారా? అని హైకోర్టు నిలదీయడం గమనార్హం. సూరారం భూముల్లో పాతిన బోర్డులు తొలగించాలని ఆదేశించడం హైడ్రాకు, ప్రభుత్వానికి చెంపపెట్టు. ఒక అక్రమ నిర్మాణం వెలిసిందంటే అది అధికార యంత్రాంగం అలసత్వం వల్ల ఏర్పడిందే అయి ఉండాలనేది సాధారణ తర్కం. అది పూర్తయ్యే వరకు నిద్రపోయి ఇప్పుడు హఠాత్తుగా అక్రమమని కూల్చివేతకు ఎలా తెగబడతారని ఉన్నత న్యాయస్థానం మండిపడింది. తొలిదశలోనే అక్రమ నిర్మాణాలను అడ్డుకుంటే కథ తనదాకా వచ్చేది కాదని చురకలు వేసింది. అక్రమ నిర్మాణమే అయినప్పటికీ కూల్చివేత సక్రమంగా ఉండాలని హైడ్రాకు గడ్డిపెట్టింది. అసలు ఏ విధివిధానాల ప్రకారం కూలుస్తున్నారో వాటిని తన ముందు ఉంచాలని హైకోర్టు ఆదేశించింది. సదరు విధివిధానాల సంగతి తేల్చేవరకు నిర్మాణాల జోలికి పోవద్దని హెచ్చరించడం హైడ్రా అక్రమాలను పరోక్షంగా ఎత్తిచూపడమే. హైడ్రా వంటి అనాలోచిత చర్యల పుణ్యమా అని రాష్ట్రంలో, ముఖ్యంగా రాజధాని హైదరాబాద్ నగరంలో రియల్ ఎస్టేట్ కుదేలు కావడం తెలిసిందే. జలవనరుల హద్దుబద్దులు పరిరక్షించే సమున్నత లక్ష్యంతో ఏర్పాటైన హైడ్రా పనితీరు మొదటినుంచీ సందేహాస్పదంగానే ఉన్నది.




నిబంధనలను గాలికి వదిలేసి దండయాత్రలా దూకుడుగా పోవడం దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. పేదల పైకి బుల్డోజర్లు, పెద్దలకు జీహుజూర్ అన్నట్టుగా వివక్ష పాటించడంపై విమర్శలు వెల్లువెత్తున్నాయి. మనది సంక్షేమ రాజ్యం. ఏది చేసినా ప్రజాహితాన్ని దృష్టిలో పెట్టుకుని చేయాల్సిందే. మన ప్రజలను మన ప్రభుత్వమే శత్రుదేశీయుల్లా తరిమికొట్టడం విడ్డూరం. ఉన్నపళంగా వీధుల్లోకి నెట్టేస్తే నిర్వాసితులు హైడ్రాను తమ మీదకు ఉసిగొల్పిన సర్కార్‌ను మోటుమాటలతో కడిగిపారేస్తుండటం మనం చూస్తున్నాం. విపక్ష బీఆర్ఎస్ తనవంతుగా బాధితులను ఎప్పటికప్పుడు ఓదారుస్తూ ధైర్యం చెప్తున్నది. మరోవైపు ప్రభుత్వ అరాచకాలపై పోరాటం సాగిస్తున్నది. ఎఫ్‌టీఎల్ గుర్తింపు వంటి కనీస విధులను కూడా పట్టించుకోకుండా కూల్చివేతలకు పాల్పడుతుండటం బాధ్యతారాహిత్యం మాత్రమే కాదు, నిబంధనల ఉల్లంఘన కూడా అవుతుంది. అదీ న్యాయస్థానం చెప్పాల్సి రావడం దురదృష్టకరం. హైడ్రాకు హైకోర్టు గతంలో అనేకసార్లు అక్షింతలు వేసింది. ఈసారి గట్టిగానే తలంటు పోసింది. ఇప్పటికైనా హైడ్రా తన తీరు మార్చుకుంటుందా? ఎప్పటిలా ధిక్కారమే చూపుతుందా? అనేది త్వరలోనే తేలిపోతుంది.

# ఆర్టిజన్లసేవలే కీలకం.. డిమాండ్లు నెరవేర్చాలి.

**- సిపిఐ వనపర్తి నియోజకవర్గ కార్యదర్శి రమేష్.**



వనపర్తి బ్యూరో ఏప్రిల్ 15 ( వార్త నిర్భయం)
రాష్ట్ర విద్యుత్ సంస్థల ఆర్టిజన్ల సేవలు కీలకమని, వారిని నిర్లక్ష్యం చేయటం తగదని డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని సిపిఐ వనపర్తి నియోజకవర్గ కార్యదర్శి రమేష్ డిమాండ్ చేశారు. వనపర్తి ఎస్.ఈ ఆఫీస్ ఆవరణలో గత ఎనిమిది రోజులుగా ధర్నా చేస్తున్న సందర్భంగా సిపిఐ ఆధ్వర్యంలో ధర్నాను సందర్శించి మీ వెంట మేముంటామని కడవరకు పోరాడాలని మద్దతు ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రాష్ట్రంలో 19,400 మంది ఆర్టిజన్లు విద్యుత్ సంస్థలు పనిచేస్తున్నారని, అందులో వనపర్తి జిల్లాకు సంబంధించి 178 మంది 20 ఏళ్లుగా విధులు నిర్వహిస్తున్నారన్నారు. గత ప్రభుత్వం ఆర్టిజన్లను విద్యుత్ సంస్థ ఉద్యోగులుగా గుర్తించిన వారి వేతనం పెంచలేదన్నారు. రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా వారు పని చేస్తున్న రెగ్యులర్ ఉద్యోగులకు ఒకరూల్, ఆర్టిజన్లకు మరో రూల్ అమలు చేస్తున్నారని ఒకే సంస్థలో పనిచేస్తున్న వారికి రెండు రకాల రూల్స్ అమలు చేయటం ఏమిటని ప్రశ్నించారు. రెగ్యులర్ ఉద్యోగులుగా గుర్తించి ఒకే రూల్ అమలు చేయాలన్నారు. ఆర్టిజన్లు రాష్ట్ర విద్యుత్ సంస్థకు ఊపిరిని ప్రభుత్వం దీన్ని విస్మరించరాదు అన్నారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు నేడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ నాయకులు అధికారంలోకి వస్తే ఆర్టిజన్ల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చి ఇప్పుడు 8 రోజులుగా వారు ఆందోళన చేస్తున్న పట్టించుకోకపోవడం దుర్మార్గమన్నారు. కనీసం వారిని చర్చలకు కూడా పిలవడం లేదని ఆర్టిజన్లు ఎవరిని సాక్షాత్తు విద్యుత్ శాఖ మంత్రి ప్రశ్నించటం బాధాకరమన్నారు. ఆర్టిజన్లు బేషరతుగా ధర్నా విరమించి విధుల్లోకి హాజరైతేనే చర్చలకు పిలుస్తామని నిబంధన పెట్టటం సరికాదన్నారు. ఆర్టిజన్లకు ఏపీ ఎస్ ఈ బి సర్వీసెస్ అమలు చేయాలని, టీజీ ఎస్పీడీసీఎల్, టీజీ ఎన్పీడీసీఎల్ నెల పనిచేస్తున్న అన్ మ్యాన్ వర్కర్లను ఆర్టిజన్లుగా గుర్తించాలని, సీనియారిటీ ఉన్న ఆర్టిజన్లను ఉద్యోగులుగా కన్వర్షన్ చేయాలని, 2016 ముందు సంస్థల్లో పని చేస్తున్న ఔట్సోర్సింగ్ కాంట్రాక్టు కార్మికులను ఆర్టిజన్లుగా గుర్తించాలని, 2026 పీఆర్సీ వేతన సవరణ అమలు చేయాలని, విద్యుత్ సంస్థల్లో పని చేస్తున్న పీస్ రేట్ కార్మికులకు జీవో నెంబర్ 11 ప్రకారం కనీస వేతనం అందించాలన్న వారి డిమాండ్లు న్యాయసమతమన్నారు. వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఆర్టిజన్ ఐక్యతను దెబ్బతీసేందుకు కుట్రలు పన్నుతారని జాగ్రత్తగా ఉండి ప్రభుత్వం దిగివచ్చి చర్చలు జరిపే దాకా పోరాటం ఆపవద్దని సిపిఐ ఎండగా ఉండి పోరాడుతుందని ధైర్యం చెప్పారు. సిపిఐ నేతలు డి శేఖర్, చిన్న కురుమయ్య, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# వారసత్వ కట్టడాలకు అంతర్జాతీయ హంగులు.

**దేశీయ, అంతర్జాతీయ పర్యాటకులను ఆకర్షించడమే లక్ష్యంగా పర్యాటక అభివృద్ధి.**

**ఎమ్మెల్యే మీర్ జుల్ఫికర్ అలీతో కలిసి చార్మినార్, చౌమొహల్లా ప్యాలస్ ను సందర్శించిన మంత్రి జూపల్లి కృష్ణారావు**



హైదరాబాద్, ఏప్రిల్ 15 (వార్త నిర్భయం) చారిత్రక కట్టడాలు, వారసత్వ సంపద ను అంతర్జాతీయ పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. బుధవారం చార్మినార్ ఎమ్మెల్యే మీర్ జుల్ఫికర్ అలీ, పర్యాటక అభివృద్ధి సంస్థ ఎండీ గౌతమి, పురావస్తు శాఖ డైరెక్టర్ అర్జున రావుతో కలిసి ఆయన చార్మినార్, చౌమొహల్లా ప్యాలస్ ను సందర్శించారు. ఈ సందర్భంగా చార్మినార్ తో పాటు పరిసర ప్రాంతాల్లో కలియ తిరుగుతూ అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. చారిత్రక కట్టడాల పరిరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఇందులో భాగంగా మదీనీ కమాన్ పునరుద్ధరణ కోసం ఇప్పటికే కులీ కుతుబ్ షా అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (కుడా) రూ. 3.64 కోట్లు మంజూరు చేసినట్లు మంత్రి వెల్లడించారు. ఈ పనులకు సంబంధించి త్వరలోనే టెండర్లు పిలిచి పనులు ప్రారంభిస్తామన్నారు.అలాగే షేర్-ఇ-బాతిల్ కమాన్ రినోవేషన్ పనులను కూడా తక్షణమే చేపట్టాలని, చార్మినార్ వద్ద ఉన్న ఫౌంటెన్ ను పర్యాటకులను ఆకర్షించేలా సుందరీకరించాలని అధికారులను ఆదేశించారు.ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రూపొందించిన నూతన పర్యాటక విధానం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా పర్యాటక కేంద్రాలను అభివృద్ధి చేస్తున్నట్లు జూపల్లి తెలిపారు. ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్య పి పి పద్ధతిలో మౌలిక సదుపాయాలు కల్పించడం ద్వారా అటు ఆదాయం, ఇటు స్థానికులకు ఉపాధి పెరుగుతుందని చెప్పారు.

**నగర వారసత్వ సంపదపై ప్రత్యేక దృష్టి.**

హైదరాబాద్ నగరాన్ని పర్యాటక పరంగా ప్రపంచ పటంలో అగ్రస్థానంలో నిలిపేందుకు ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు మంత్రి వివరించారు. దేశ విదేశాల నుండి వచ్చే పర్యాటకుల కోసం అన్ని సౌకర్యాలు కల్పించి, నగర వారసత్వ సంపదను కాపాడుతూనే ఆధునిక హంగులు అద్దుతామని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# అక్రిడిటేషన్ కమిటీలో అనర్హుల తొలగించండి.

**వనపర్తి టి డబ్ల్యు.జే.ఎఫ్ కలెక్టర్‌కు వినతిపత్రం.**



రామకృష్ణారెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ నిరంజన్ పాషా ఎర్రమన్ను బాలరాజ్ సిటిజన్ రవి, పట్టణ అధ్యక్షులు కడమంచి శేఖర్, జిల్లా ఉపాధ్యక్షులు బంకల రవి, బాలరాజ్, విష్ణు సాగర్, బాలరాజు, సాయిరాం,జిల్లా బృందం పాల్గొని వినతిపత్రాన్ని కలెక్టర్‌కు అందజేశారు.

వనపర్తి బ్యూరో ఏప్రిల్ 15 (వార్త నిర్భయం) ఎ
వనపర్తి జిల్లా అక్రిడిటేషన్ కమిటీలో అనర్హులను చేర్చిన అంశంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ బుధవారం టి.డబ్ల్యు.జే.ఎఫ్ వనపర్తి జిల్లా కమిటీ తరఫున జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా సంఘ ప్రతినిధులు మాట్లాడుతూ సుప్రీం కోర్టు మార్గదర్శకాలకు విరుద్ధంగా కొంతమంది అనర్హులను కమిటీలో చేర్చినట్లు వారు పేర్కొన్నారు. ఒక వైపు న్యాయవాద వృత్తి లోకొనసాగుతూ మరో వైపు జర్నలిస్టులుగా వ్యవహరిస్తున్న వ్యక్తులను కమిటీలో స్థానం కల్పించడం తగదని వారు కలెక్టర్ దృష్టికి తెచ్చారు . అలాగే ప్రభుత్వ దూరదర్శిని సంస్థలో వేతనం పొందుతూ పనిచేస్తున్న వ్యక్తులను కూడా సభ్యులుగా చేర్చడం న్యాయసమ్మతం కాదని వారు అభిప్రాయపడ్డారు.ఇంకా, కొంతమంది జర్నలిస్టు సంఘ నాయకులు తమ అనుచరులకు ప్రాధాన్యత కల్పించేందుకు రాజకీయ ఒత్తిడులు తెస్తున్నారని ఆరోపించారు. ఇటువంటి చర్యలు ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని, జర్నలిజం గౌరవాన్ని దెబ్బతీసేలా ఉన్నాయని పేర్కొన్నారు.గతంలో జర్నలిస్టుల ప్లాట్ల విషయంలో జరిగిన అవకతవకలను కూడా గుర్తుచేస్తూ, అర్హులైన వారికి న్యాయం జరగాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో టి.డబ్ల్యు.జే.ఎఫ్ జిల్లా అధ్యక్షుడు అంబటి స్వామి, కార్యదర్శి గంగవరం

# స్వచ్ఛ సర్వేక్షన్ 2026 లో ప్రజలు భాగస్వాములు కావాలి

**మున్సిపల్ చైర్మన్ మోరిశెట్టి నివేదిత లక్షాది**



హేమ సతీష్,సానిటరీ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, డి. ఇ సత్యారావు, జూనియర్ అసిస్టెంట్ యండి గౌసుద్దీన్,ఎస్. ఎస్. ఆర్. ప్రసాద్,టీఎంసీ శ్వేత, టెక్నీకల్ పర్సన్ రంజిత్ కుమార్, దిలీప్ తదితరులు పాల్గొన్నారు

సూర్యాపేట బ్యూరో ఏప్రిల్ 15 వార్త నిర్భయం
కేంద్ర ప్రభుత్వం జాతీయ స్థాయిలో నిర్వహిస్తున్న స్వచ్ఛ సర్వేక్షన్ 2026 లో సూర్యాపేట పట్టణ ప్రజలు భాగస్వాములు అయ్యి సూర్యాపేట పట్టణాన్ని మరొక్క సారి జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుటకు సహకరించాలి అని మున్సిపల్ చైర్మన్ మోరిశెట్టి నివేదిత లక్ష్మాది అన్నారు, బుధవారం రోజున సాయంత్రం పట్టణంలోని సద్దుల చెరువు కట్ట పై వాకర్స్ తో ఏర్పాటు చేసిన స్వచ్ఛ సర్వేక్షన్ అవైర్ నెస్ కార్యక్రమానికి హాజరు అయ్యి మాట్లాడినారు.. ప్రజలు తమ ఇండ్లలోని తడి -పొడి, హాని కరమయిన చెత్తను వేరు చేసి ఇవ్వాలి అన్నారు...మురికి కాలువలలో చెత్త చేరాలం వేయవొద్దు అని తెలిపారు.. పరిసరాలను పరిశుభ్రముగా వుంచు కోవాలి అన్నారు, మున్సిపల్ కమీషనర్ సియేచ్. హన్మంత రెడ్డి మాట్లాడుతూ 2026లో సూర్యాపేట ను జాతీయ స్థాయిలో ముందు ఉంచుటకు ప్రజలు సహకారం, సలహాలు సూచనలు ఇవ్వాలి అన్నారు.. ఈ కార్యక్రమములో వైస్ చైర్మన్ యండి. షఫీ ఉల్లా, కౌన్సిలర్ కుమ్మరి కుంట్ల వేణు, గుణగంటి

# కిషన్ రెడ్డి అహంకారపూరిత మాటలను ఖండిస్తున్నాం: ఎంపీ మల్లు రవి




హైదరాబాద్ ఏప్రిల్ 15: (వార్త నిర్భయం)
సీఎం రేవంత్ రెడ్డిపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఎంపీ మల్లు రవి తీవ్రంగా ఖండించారు. సీఎంను నోరుమూసుకుని కూర్చోమంటారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అహంకారపూరిత మాటలను ఖండిస్తున్నట్లు తెలిపారు. ప్రజాస్వామ్యం అంటే కిషన్ రెడ్డికి విలువ లేదా అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి చెప్పిన మాటలను కేంద్ర ప్రభుత్వం ఆలోచన చేయాలన్నారు. మహిళా రిజర్వేషన్‌తో పాటు బీసీలకు కూడా రిజర్వేషన్ పెట్టాలని ఎంపీ డిమాండ్ చేశారు. భారతదేశం ఐక్యంగా ఉండాలని ఇద్దరు కాంగ్రెస్ ప్రధాన మంత్రులు ప్రాణత్యాగం చేశారని ఎంపీ గుర్తుచేశారు. భారతదేశం పట్ల కాంగ్రెస్ పార్టీకి నిబద్ధత ఉందని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం ఇష్టానుసారంగా డీలిమిటేషన్ చేస్తే చూస్తూ ఊరుకునేది లేదని ఎంపీ హెచ్చరించారు. పార్లమెంట్‌లో తమ గళం వినిపిస్తామన్నారు. ఇలానే జరిగితే తెలంగాణ ప్రజల నుంచి వ్యతిరేకత వస్తుందన్నారు. నియోజకవర్గాల పునర్విభజన బిల్లు ఆమోదం పొందాలంటే టూ థర్డ్ మెజారిటీ కావాలని ఎంపీ మల్లు రవి వెల్లడించారు.

# జర్నలిస్టు హెల్త్ స్కీమ్ పొడిగింపు.

**జీవో ఎం.ఎస్ నెం. 43 విడుదల.**

**శ్రీ కేఎస్. విశ్వనాథన్ సంచాలకులు, సమాచార పౌరసంబంధాల శాఖ.**


GOVERNMENT OF TELANGANA
ABSTRACT

హైదరాబాద్ ఏప్రిల్ 15 (వార్త నిర్భయం)
వర్కింగ్ జర్నలిస్టు హెల్త్ స్కీమ్ 2026--27 ఆర్థిక సంవత్సరానికి పొడిగిస్తూ వైద్య ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ జీవో యం.యస్ నెం: 43 ను జారీ చేసినట్లు సమాచార పౌర సంబంధాల శాఖ, సంచాలకులు శ్రీ కేఎస్ విశ్వనాథన్ ఒక ప్రకటనలో తెలిపారు. కావున రాష్ట్ర వ్యాప్తంగా అక్రిడిటేషన్లు అమలులో ఉన్న వర్కింగ్ జర్నలిస్టులందరూ ఈ పథకం ప్రీమియం క్రింద రూ. 1250/- www.cfms.ap.gov.in వెబ్ సైట్ ద్వారా ఈ క్రింద తెలిపిన పద్ధతు చెల్లించి లబ్ధి పొందవలసినదిగా సంచాలకులు తెలిపారు.ప్రధాన కార్యాలయం ఫోన్ నెంబర్ 8342-00-120-01-03-001-001, డి డి ఓ కోడ్ 2703 0802 003ప్రీమియం చెల్లించిన జర్నలిస్టులు ఒరిజినల్ చలానా, కొత్తగా దరఖాస్తు చేసుకునే వారు తమ కుటుంబ సభ్యుల ఆధార్ కార్డులు, ఫోటోలు పి జి ఫార్మాట్ లో సంబంధిత జిరాక్స్ కాపీలను, విజయవాడ పండిట్ నెహ్రూ బస్టాండ్, ఎన్టీఆర్ అడ్మినిస్ట్రేషన్ బ్లాక్ లోని రెండవ ఫ్లోర్ లో ఉన్న సమాచార పౌర సంబంధాల శాఖ, సంచాలకుల కార్యాలయంలోనూ, జిల్లా స్థాయి జర్నలిస్టులు అయితే సంబంధిత జిల్లా కేంద్రాల్లోని సమాచార పౌర సంబంధాల శాఖ కార్యాలయంలో అందజేయాల్సిందిగా సంచాలకులు కేఎస్ విశ్వనాథన్ తెలిపారు. వర్కింగ్ జర్నలిస్టు హెల్త్ స్కీం ప్రీమియం రూ.2,500 కాగా ఇందులో జర్నలిస్టు వాటా రూ.1,250, ప్రభుత్వం తన వాటా రూ.1,250 చెల్లిస్తుందన్నారు. జర్నలిస్టు, భార్య/భర్త, పిల్లలు, జర్నలిస్టుపై ఆధారపడిన తల్లిదండ్రులకు ఈ స్కీమ్ వర్తిస్తుందన్నారు.

**విద్యార్థులు పట్టుదలతో చదువుకొని ఉన్నత శిఖరాలను సాధించాలి.**

**- విద్యార్థులను సన్మానించిన ఆర్ సి ఫౌండేషన్.**




వనపర్తి బ్యూరో ఏప్రిల్ 15 (వార్తా నిర్భయం)
ఇంటర్మీడియట్ ఫలితాల్లో రాష్ట్రస్థాయి ర్యాంకులతో సత్తా చాటినజాగృతి జూనియర్ కళాశాల ప్రథమ, ద్వితీయ సంవత్సరం స్టేట్ సెకండ్ మరియు ఉమ్మడి జిల్లా ఫస్ట్ ర్యాంకర్లను శాలువా బొకే మరియు ప్రత్యేకమైన గిఫ్టులతో ఘనంగా సన్మానించిన ఆర్ సి ఫౌండేషన్ చైర్మన్ రమేష్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు పట్టుదలతో చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తల్లిదండ్రులు అధ్యాపకులు అందించిన ప్రోత్సాహాన్ని ఈ విజయానికి కారణమని అభినందించారు ఈ కార్యక్రమంలో చంద్ర.సోషల్ వర్కర్ డాక్టర్ పోచ రవీందర్ రెడ్డి డెంటల్ సర్జన్ డాక్టర్ శివకుమార్ మిత్రులు గట్టు మీద రవి కుమార్ .వీరికి జాగృతి జూనియర్ కళాశాల వనపర్తి తరుపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు

# కాంగ్రెస్ మద్దతిస్తేనే పునర్విభజన



హైదరాబాద్ ఏప్రిల్ 15 (వార్త నిర్భయం)
దేశరాజకీయాల్లో మహిళా రిజర్వేషన్ల బిల్లు అంశం మరోసారి రాజకీయసునామీకి కారణం అవుతోంది. ఈసారి కేంద్ర ప్రభుత్వం రిజర్వేషన్ల అమలును నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియతో ముడిపెట్టడం వివాదానికి దారితీస్తోంది. మహిళా బిల్లును స్వాగతిస్తున్న కాంగ్రెస్ పార్టీ, పునర్విభజన బిల్లును మాత్రం తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. పునర్విభజన వల్ల జనాభా నియంత్రణ పాటించిన దక్షిణాది రాష్ట్రాలకు లోక్‌సభ స్థానాల సంఖ్య తగ్గి అన్యాయం జరుగుతుందనే ఆందోళన ప్రతిపక్షాల్లో వ్యక్తమవుతోంది.

**రాజ్యాంగసవరణకు మూడింట రెండు వంతుల మద్దతు తప్పనిసరి**

ఈ రెండు అంశాలు రాజ్యాంగ సవరణతో కూడుకున్నవి కావడంతో పార్లమెంటులో వీటి ఆమోదంపై ఉత్కంఠ నెలకొంది. రాజ్యాంగ సవరణ బిల్లులు చట్టబద్ధం కావాలంటే ఉభయ సభల్లోనూ మూడింట రెండు వంతుల మెజార్టీ తప్పనిసరి. ఓటింగ్‌లో పాల్గొన్న వారిలో కనీసం మూడింట రెండు వంతుల మంది మద్దతు తెలపాలి. ప్రస్తుత గణాంకాలను పరిశీలిస్తే లోక్‌సభలో ఎన్డీయే కూటమికి 293 మంది సభ్యుల ఉండగా, ఇండియా కూటమికి 234 మంది బలం ఉంది. మహిళా బిల్లుకు ప్రతిపక్షాలు మద్దతు ఇస్తే అది సులువుగా గట్టెక్కుతుంది. కానీ అందులో భాగంగానే ఉన్న పునర్విభజన బిల్లును కాంగ్రెస్ సహా ప్రతిపక్షాలు వ్యతిరేకిస్తే మాత్రం ప్రభుత్వానికి చుక్కెదురు కాక తప్పదు.

**ఉభయసభల్లోనూ ఆ స్థాయిలో బలం లేని ఎన్డీఏ**

లోక్‌సభలో రాజ్యాంగ సవరణ నెగ్గాలంటే కనీసం 360 మంది సభ్యుల మద్దతు అవసరం. ప్రస్తుత ఎన్డీయే బలం ఆ మార్కు కంటే చాలా తక్కువగా ఉంది. అటు రాజ్యసభలోనూ ఎన్డీయేకు స్పష్టమైన మూడింట రెండు వంతుల మెజార్టీ లేదు. కాంగ్రెస్, తృణమూల్ కాంగ్రెస్, డీఎంకే వంటి పార్టీలు కలిసి సుమారు 152 మంది ఎంపీలతో గట్టి వ్యతిరేకత వ్యక్తం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ సహా ఇతర మిత్రపక్షాల మద్దతు లేకుండా పునర్విభజన బిల్లును పాస్ చేయడం కేంద్రానికి దాదాపు అసాధ్యమని అంచనా వేస్తున్నారు.

**సగం రాష్ట్రాల అసెంబ్లీలూ ఆమోదించాలి..ఇది సులువే!**

మరోవైపు ఈ బిల్లుల ఆమోదానికి రాష్ట్రాల ఆమోదం కూడా కీలకం కానుంది. ఫెడరల్ వ్యవస్థకు సంబంధించిన మార్పులు కాబట్టి కనీసం సగం రాష్ట్రాల అసెంబ్లీలు వీటిని ఆమోదించాల్సి ఉంటుంది. అత్యధిక రాష్ట్రాలు ఎన్డీఏ చేతిలోనే ఉన్నందున ఆమోదం పెద్ద విషయం కాదు. మహిళా రిజర్వేషన్లను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తున్న ప్రతిపక్షాలు, పునర్విభజన ముసుగులో రాజకీయ లబ్ధి పొందాలని కేంద్రం చూస్తోందని ఆరోపిస్తున్నాయి. పార్లమెంటు ప్రత్యేక సమావేశాల్లో ఈ బిల్లులపై జరిగే ఓటింగ్ దేశ రాజకీయ దిశను మార్చనుంది.

# ఇందిరమ్మ రాజ్యంలో పేదల సొంతింటి కళ నెరవేరుతుంది..

**పేదల మొహంలో చిరునవ్వు చూడటమే మా ప్రజా ప్రభుత్వ ధ్యేయం..**

**రేవంతన్న, ఉత్తమన్న ఆశీస్సులతో ముందుకెళ్తున్న**



సూర్యాపేట బ్యూరో ఏప్రిల్ 15 వార్త నిర్భయం

ఇండ్లు లేని ప్రతి నిరుపేదకు పక్కా ఇండ్లు కట్టించి ఇవ్వడమే ప్రభుత్వ లక్ష్యమని, అర్హులైన ప్రతీ ఒక్కరికి దశలవారీగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి గారు తెలిపారు.మంగళవారం ఆత్మకూర్(ఎస్) మండలంలోని మక్త కొత్తగూడెం గ్రామంలో పూర్తి చేసుకున్న 6 కుటుంబాల లబ్దిదారుల ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు.గృహప్రవేశం చేసిన లబ్ధిదారులు:-1. కోట పద్మ ప్రభాకర్ 2. తిపర్తి రమణ ఎల్లేష్ 3. కాసాని శైలజ గణేష్ 4. సంగెం జ్యోతి 5. కల్పగిరి శ్రీదేవి నాగయ్య 6. గుండాల భారతి మల్లయ్య అనంతరం సర్వోత్తమ్ రెడ్డి మాట్లాడుతూ ఈ గ్రామాన్ని పైలట్ ప్రాజెక్ట్ గా తీసుకొని 175 ఇండ్లను మంజూరు చేసి 80 ఇండ్లను పూర్తి చేసుకొని గృహప్రవేశం చేశారన్నారు. గత ప్రభుత్వం డబుల్ బెడ్రూం ఇండ్లు కట్టిస్తామని చెప్పి పదేళ్లు ఊరించిన గత ప్రభుత్వం ఒక్కరికైనా పక్కా ఇల్లు ఇవ్వలేదని మండిపడ్డారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసిందని గుర్తుచేశారు. ప్రతీ ఏడాది నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్ల చొప్పున మంజూరు చేసి ప్రతి పేదోడికి పక్కా ఇల్లు నిర్మించి ఇస్తామని చెప్పారు."ఇందిరమ్మ రాజ్యంలో పేదల సొంతింటి కల నెరవేరుతోంది. పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం. పేదల ముఖంలో చిరునవ్వు చూడటమే ప్రజా ప్రభుత్వ ద్యేయం" అని పేర్కొన్నారు.గత పాలకులు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు అని చెప్పి పేదలకు ఒక్క ఇల్లు కూడా మంజూరు చేయకుండా ప్రజలను మోసం చేశారని విమర్శించారు. కానీ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేదలకు నిజమైన న్యాయం జరుగుతోందని స్పష్టం





చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ×చీఖజ అధ్యక్షుడు కాసాని పాపయ్య గౌడ్,పిసిసి ఎస్సి సెల్ వైస్ చైర్మన్, మాజీ జెడ్పిటిసి చింతమల్ల రమేష్, జిల్లా కాంగ్రెస్ నాయకులు బాషాపంగు భాస్కర్, జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్దుల్ రహీం, మున్సిపల్ కౌన్సిలర్ కొండపల్లి దిలీప్ రెడ్డి, శ్రీ దండు మైసమ్మ దేవస్థానం చైర్మన్ తంగేళ్ల కరుణాకర్ రెడ్డి, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు, మాజీ కౌన్సిలర్ ఎలిమినేటి అభినయ్ నాయుడు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పచ్చిపాల వెంకన్న, కాసాని సత్యం,కోట ప్రభాకర్, తిపర్తి సతీష్, ఉప్పల చిన్న లింగయ్య, బద్దం రంగారెడ్డి, పారాల ఎల్లయ్య, గడ్డం రాములు, వెంకన్న, ఉప్పలయ్య, పట్టణ కాంగ్రెస్ ఓబీసీ సెల్ అధ్యక్షుడు రావుల రాంబాబు, సేవదల్ చీఫ్ ఆలేటి మాణిక్యం, కాంగ్రెస్ నాయకులు చెంచల నిఖిల్, నాగు నాయక్, పంతంగి దశరథ, మిడితనపల్లి సర్పంచ్ సురేష్ యాదవ్, మండల కాంగ్రెస్ నాయకులు ముస్కు రామచంద్ర రెడ్డి, జమండ్ల సత్యనారాయణ రెడ్డి, మూల ఎల్లయ్య, సామ ఉపేందర్ రెడ్డి, పాల్గొన్నారు.







# ఇంటర్‌లో ప్రతిభ చూపిన 'ప్రభుత్వ' విద్యార్థులకు శుభాకాంక్షలు

**విద్యా దానమే మహా దానం**


**ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నాణ్యమైన ఉచిత విద్య**

**ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మౌలిక సదుపాయాలకు కృషి**

**సూర్యాపేట ను దశదిశ మార్గదమే నా లక్ష్యం**

**ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి**

**మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది**



సూర్యాపేట బ్యూరో ఏప్రిల్ 15 వార్త నిర్భయం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది అన్నారు.సోమవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అవసరమైన మౌలిక వసతుల కల్పనపై జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి భాను నాయక్ కలిసి కళాశాల ప్రిన్సిపాల్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వోత్తమ్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మౌలిక వసతుల కల్పనకు నిధులు మంజూరు చేయించి, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పూర్తిస్థాయిలో సౌకర్యాల కల్పనకు చర్యలు కృషి చేస్తానని తెలిపారు. తాగునీరు, మూత్రశాలలు, మరుగుదొడ్లు, గదుల్లో విద్యుత్ సరఫరా, ఫ్యాన్లు, భవనాలు, బెంచీలు, ఇతర





ఫర్నీచర్, అవసరమైన జాబితాను సిద్ధం చేసి అందజేయాలని సూచించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలోనే ఉచితంగా నాణ్యమైన ఇంటర్మీడియట్ విద్య అందుతుందని, అనుభవజ్ఞులైన అధ్యాపకులు, అత్యంత ఆధునికమైన లాబరేటరీలతో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ఫలితాలలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారుద్వితీయ సంవత్సరం ఎంపీసీలో తాటి ఉదయశ్రీ 980/1000, ద్వితీయ సంవత్సరం ఒకేషనల్ ఎల్ఎండి





టీ(రా వీడణు) దరావత్ సరిత 984/1000, ప్రథమ సంవత్సరంలోబైపిసి జనగాం శ్రీకర్ 431/440, హెచ్ ఈ సి (ఎజుజ)అమతుల్ రకుల్ షరియా 465/500 మార్కులు సాధించినందుకు విద్యార్థులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ పెరుమళ్ల యాదయ్య, మున్సిపల్ కౌన్సిలర్లు కొనతం రాజేష్ రెడ్డి, కొండపల్లి దిలీప్ రెడ్డి, గుణగంటి హేమ సతీష్, కళాశాల లెక్చలర్లు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మీ బ్యాంకు అకౌంట్లో ఎప్పుడు పడితే అప్పుడు డిపాజిట్ చేస్తున్నారా? ఏమవుతుందో తెలిస్తే షాకవుతారు!

ఝుజఱఅస్త్రం ూ౧ఎశీబత్: చాలా మంది తమ బ్యాంకు ఖాతాలో ఎప్పుడు పడితే అప్పుడు.. ఎంత పడితే అంత నగదు జమ చేస్తుంటారు. అయితే ఇలా చేయడం వల్ల ఏమవుతుందో చాలా మందికి తెలియకపోవచ్చు. కానీ ఇలా చేసినట్లయితే మీరు చిక్కుల్లో పడవచ్చని ఆర్థిక నిపుణులు హెచ్చరిస్తున్నారు. మరి దీని వల్ల ఎలాంటి సమస్యలు తలెత్తుతాయి? ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో తెలుసుకుందాం..: నేటి డిజిటల్ యుగంలో యూపీఐ (ఖూ×) లావాదేవీలు పెరిగినప్పటికీ, ఇప్పటికీ చాలా మంది నగదు (ఝుంప్ర) లావాదేవీలకే ప్రాధాన్యత ఇస్తున్నారు. అయితే మీ పొదుపు ఖాతాలో (ఝుజఱఅస్త్రం ) ఎప్పుడు పడితే అప్పుడు, ఎంత పడితే అంత నగదు జమ చేయడం మీకు చిక్కులు తెచ్చిపెట్టవచ్చు. అక్రమ నగదు చలామణిని అరికట్టేందుకు ఆదాయపు పన్ను శాఖ కొన్ని కఠిన నిబంధనలను అమలు చేస్తోంది.రూ.10 లక్షల పరిమితి జాగ్రత్త!ఒక ఆర్థిక సంవత్సరంలో మీ పొదుపు ఖాతాలో నగదు డిపాజిట్లు రూ.10 లక్షలు దాటితే, బ్యాంకులు ఆ సమాచారాన్ని 'యాన్యువల్ ఇన్ఫర్మేషన్ రిటర్న్' (ూ×=) ద్వారా ఆదాయపు పన్ను శాఖకు నివేదిస్తాయి. మీరు ఐటీ రిటర్న్స్ (×ు=) దాఖలు చేయకుండా మీ ఆదాయ వనరులకు మించి పెద్ద మొత్తంలో నగదు జమ చేస్తే ఐటీ నోటీసులు వచ్చే అవకాశం ఉంది. ఒకవేళ మీరు ఐటీఆర్ ఫైల్ చేస్తున్నట్లయితే మీ ఆదాయానికి తగ్గట్టుగా ఎంత మొత్తమైనా జమ చేయవచ్చు. కానీ ప్రతి రూపాయికి సరైన ఆధారాలు ఉండాలి.బ్యాంకింగ్ నిబంధనల ప్రకారం.. మీరు ఒకేసారి రూ.50,000 లేదా అంతకంటే ఎక్కువ నగదును డిపాజిట్ చేయాలనుకుంటే తప్పనిసరిగా మీ పాన్ కార్డ్ వివరాలను సమర్పించాలి. కేవలం ఒకే ఖాతాలోనే కాకుండా ఒకే బ్యాంకులో మీకు ఉన్న వివిధ ఖాతాల్లో చేసే డిపాజిట్ల మొత్తం కూడా ఈ పరిమితి కిందకే వస్తుంది.ఆధారాలు లేకపోతే భారీ జరిమానా:ఒకవేళ మీకు ఐటీ నోటీసు వస్తే, ఆ నగదు ఎక్కడి నుండి వచ్చింది అనే దానికి తగిన పత్రాలను చూపించాల్సి ఉంటుంది. ఒకవేళ మీరు సరైన సమాధానం చెప్పలేకపోతే, ఆ మొత్తంపై భారీ పన్నుతో పాటు జరిమానా కూడా చెల్లించాల్సి రావచ్చు.నిపుణుల సూచన:పెద్ద మొత్తంలో నగదుతో లావాదేవీలు జరిపే కంటే డిజిటల్ ట్రాన్సాక్షన్లు (ఖూ×, చీజుఖీ, ౯+ూ) చేయడం ఉత్తమం. డిజిటల్ లావాదేవీలకు పూర్తి రికార్డులు ఉంటాయి కాబట్టి, భవిష్యత్తులో విచారణ ఎదురైనా సులభంగా సమాధానం చెప్పవచ్చు. మీ ఆర్థిక లావాదేవీలను పారదర్శకంగా ఉంచుకోవడం ద్వారా అనవసరమైన చట్టపరమైన చిక్కుల నుండి తప్పించుకోవచ్చు.ఎప్పుడు పడితే అప్పుడు, ఎంత పడితే అంత నగదు జమ చేయడం మీకు చిక్కులు తెచ్చిపెట్టవచ్చు. అక్రమ నగదు చలామణిని అరికట్టేందుకు ఆదాయపు పన్ను శాఖ కొన్ని కఠిన నిబంధనలను అమలు చేస్తోంది.రూ.10 లక్షల పరిమితి జాగ్రత్త!ఒక ఆర్థిక సంవత్సరంలో మీ పొదుపు ఖాతాలో నగదు డిపాజిట్లు రూ.10 లక్షలు దాటితే, బ్యాంకులు ఆ సమాచారాన్ని 'యాన్యువల్ ఇన్ఫర్మేషన్ రిటర్న్' (ూ×=) ద్వారా ఆదాయపు పన్ను శాఖకు నివేదిస్తాయి. మీరు ఐటీ రిటర్న్స్ (×ు=) దాఖలు చేయకుండా మీ ఆదాయ వనరులకు మించి పెద్ద మొత్తంలో నగదు జమ చేస్తే ఐటీ నోటీసులు వచ్చే అవకాశం ఉంది. ఒకవేళ మీరు ఐటీఆర్ ఫైల్ చేస్తున్నట్లయితే మీ ఆదాయానికి తగ్గట్టుగా ఎంత మొత్తమైనా జమ చేయవచ్చు. కానీ ప్రతి రూపాయికి సరైన ఆధారాలు ఉండాలి.బ్యాంకింగ్ నిబంధనల ప్రకారం.. మీరు ఒకేసారి రూ.50,000 లేదా అంతకంటే ఎక్కువ నగదును డిపాజిట్ చేయాలనుకుంటే తప్పనిసరిగా మీ పాన్ కార్డ్ వివరాలను సమర్పించాలి. కేవలం ఒకే ఖాతాలోనే కాకుండా ఒకే బ్యాంకులో మీకు ఉన్న వివిధ ఖాతాల్లో చేసే డిపాజిట్ల మొత్తం కూడా ఈ పరిమితి కిందకే వస్తుంది.ఆధారాలు లేకపోతే భారీ జరిమానా:ఒకవేళ మీకు ఐటీ నోటీసు వస్తే, ఆ నగదు ఎక్కడి నుండి వచ్చింది అనే దానికి తగిన పత్రాలను చూపించాల్సి ఉంటుంది. ఒకవేళ మీరు సరైన సమాధానం చెప్పలేకపోతే, ఆ మొత్తంపై భారీ పన్నుతో పాటు జరిమానా కూడా చెల్లించాల్సి రావచ్చు.నిపుణుల సూచన:పెద్ద మొత్తంలో నగదుతో లావాదేవీలు జరిపే కంటే డిజిటల్ ట్రాన్సాక్షన్లు (ఖూ×, చీజుఖీ, ౯+ూ) చేయడం ఉత్తమం. డిజిటల్ లావాదేవీలకు పూర్తి రికార్డులు ఉంటాయి కాబట్టి, భవిష్యత్తులో విచారణ ఎదురైనా సులభంగా సమాధానం చెప్పవచ్చు. మీ ఆర్థిక



లావాదేవీలను పారదర్శకంగా ఉంచుకోవడం ద్వారా అనవసరమైన చట్టపరమైన చిక్కుల నుండి తప్పించుకోవచ్చు.